# ఫేస్‌బుక్‌ను " సెట్ " చేద్దాం

## ఇంటర్‌నెట్ వాడకాన్ని నియంత్రించే " పేరెంటల్ కేర్ " టెక్నాలజీ పూర్తి సెట్టింగ్స్‌తో వివరణ ప్రత్యేక వ్యాసంలో...






రచన : నల్లా సాయిరెడ్డి

# ఇదీ వరస ....


1. సోషల్ మీడియా వాడకంలో ఉపయోగాలు అనర్థాలు
2. ఫేస్‌బుక్ వెనుక కథ
3. ఫేస్‌బుక్‌లో మెసేజ్ అన్‌సీన్
4. ఫేస్‌బుక్‌లో ప్రొఫైల్‌లో పెట్టిన ఫోటో డౌన్‌లోడ్ చేసిందా..?
5. ఫేస్‌బుక్‌లో వాల్‌ఫోటోస్ ఇప్పుడు మరింత క్రియేటివ్‌గా...
6. ఫేస్‌బుక్‌లో స్నేహితుల్లో గ్రూప్ అడ్రస్‌బుక్
7. ఫేస్‌బుక్ పోస్ట్‌ల్లో స్టైలిష్ అక్షరాలను ఎలా ఉపయోగించాలి?
8. ఫేస్‌బుక్ పోస్ట్‌లలో మనను ట్యాగింగ్ చేయకుండా ఆపడం ఎలా...?
9. ఫేస్‌బుక్ హ్యాక్ అయితే తెలుసుకోవడం ఎలా ?
10. ఫేస్‌బుక్ పోస్ట్‌లను కొందరికే కనిపించే విధంగా పోస్ట్ చేయవచ్చా..?
11. ఫేస్‌బుక్ ఛాట్ హిస్టరీని ఎలా డౌన్‌లోడ్ చేయవచ్చు..?
12. ఫేస్‌బుక్ లో "యాడ్ ఫ్రెండ్ " బటన్ హైడ్ చేయడం ఎలా ?
13. ఫేస్‌బుక్ ను ఏ విధంగా హ్యాక్ చేసే అవకాశాలు ఉంటాయి ?
14. ఫేస్‌బుక్ ను డెస్క్‌టాప్ మోడ్ నుండి మొబైల్ మోడ్‌కి మార్చవచ్చా...?
15. ఫేస్‌బుక్ ను " సెట్ చేద్దాం " ...?
16. నెట్‌కు పేరెంటల్ కేర్‌ను ఏర్పాటు చేయడం ఎలా ...?
17. Short Notes ( Mapping )
18. పేరెంటల్ కేర్ ద్వారా మన కంప్యూటర్ " అడ్మిన్ " గా మారడం ఎలా ?



**Copy right © 2017 NALLA SAI REDDY ( BOOK WRITER ONLY )**

All rights reserved. This book or any portion thereof may not be reproduced or used in any manner whatsoever without the express written permission of the publisherexcept for the use of brief quotations in a book review.

# 1. ఫేస్‌బుక్‌లో మెసేజ్ అన్‌సీన్

నేను స్వయంగా చాలా సార్లు ఈ అప్లికేషన్స్ ఉపయోగించుకోవాలని వెతికిన సందర్భాలు ఉన్నాయి. మనం ఏదైనా వర్క్‌లో ఉండి ఇంటర్‌నెట్ ఉపయోగిస్తూ ఉన్నామనుకోండి... సోషల్ మీడియా విండోని కూడా తెరిచి పెట్టడం ఒక అలవాటుగా ఉంటుంది. లేదా.... న్యూస్‌ఫీడ్ కోసం ఛాట్ చేయడానికో మిత్రులకు గ్రీటింగ్స్ పెట్టడానికో ఓపెన్ చేసి ఉంచామనుకుందాం.. మన బంధువులో , మిత్రులో, సోషల్ మీడియా మిత్రులో ఛాట్ చేయడానికి మెసేజ్ పాప్‌అప్ వచ్చినా, అంత ఇంపార్టెంట్ కాదనుకుంటే లేదా తీరిక దొరకకనో మెసేజ్ చూసినా రిప్లయ్ ఇవ్వ(లే)ము.

మరి చూసిన తరువాత “ సీన్ టైం ” వాళ్లకు తెలిసిపోతుంది. మరి అప్పుడు... మనకు ఉన్న పరిస్థితి తెలియకుండా అపార్థం చేసుకునే సందర్భం ఉంది కదా..? మరి... ఇబ్బందికరమైన పరిస్థితే ఇది. మరి మనం మెసేజ్ చూసిన విషయం వాళ్లకు తెలియకుండా ఉండాలంటే...అంటే వాళ్లకు సీన్‌టైం నోటిఫికేషన్ రాకుండా చేయాలంటే... యస్... దీనికోసం అప్లికేషన్స్ ఉన్నాయి. నో ప్రాబ్లమ్...

మనం ఉపయోగించేది గూగుల్ క్రోమ్ అయినా, ఫైర్‌ఫాక్స్ అయినా సరే బ్రౌజర్‌కు యాడ్ చేసే విధంగా మనకు ఉచిత బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్ లభిస్తాయి. “ అన్ సీన్ ” పేరుతో ఎక్స్‌టెన్షన్స్ లభిస్తున్నాయి. వీటిని మన బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్ గా సీన్ నోటిఫికేషన్ రాకుండా చేస్తాయి. దీనితో పాటు మనం లైవ్ టైపింగ్ చేస్తున్నట్లు కూడా మన మిత్రులకు కనిపించదు. ఇక ఆలస్యం చేయకుండా స్టెప్ టూ స్టెప్ గా చూద్దామా...?

గూగుల్ క్రోమ్ ఎక్స్‌టెన్షన్ :

1. గూగుల్ సెర్చ్ బాక్స్ ఉన్న హోమ్ పేజి ఓపెన్ చేయండి.

2. రైట్ సైడ్ డాట్స్ ( హైడ్ ఆప్షన్స్ ) కనిపిస్తున్నాయి కదా...? వాటి మీద క్లిక్ చేయగానే లిస్ట్ ఓపెన్ అవుతుంది. ఇవి గూగుల్ పేజి సెట్టింగ్స్ చేసేందుకు కంట్రోలింగ్ ఆప్షన్స్.

3. మోర్ టూల్స్ ఆప్షన్ మీద క్లిక్ చేయగానే ఎక్స్‌టెన్షన్స్ సబ్‌మెనూ గా కనిపిస్తుంది.

4. ఎక్స్‌టెన్షన్స్ ఆప్షన్‌లో ముందే యాడ్ చేసుకున్న వివిధ ఎక్స్‌టెన్షన్స్ కనిపిస్తాయి. అలా కాకుండా మొదటి వచ్చినట్లయితే “ గెట్ మోర్ ఎక్స్‌టెన్షన్స్ ” అనే ఆప్షన్ కనిపిస్తుంది. ఏవైనా ఎక్స్‌టెన్షన్స్ ఉన్నట్లయితే అన్నింటికన్నా చివరగా ఈ ఆప్షన్ ఉంటుంది.

5. గెట్ మోర్ ఎక్స్‌టెన్షన్స్ ఆప్షన్ మనను “ గూగుల్ స్టోర్ ” కి తీసుకు వెళ్తుంది.

6. గూగుల్ స్టోర్‌లో మనకు ఎడమ పక్కన సెర్చ్ బాక్స్‌లో “ ఫేస్‌బుక్ ఛాట్ ప్రైవసీ ” అనే ఎక్స్‌టెన్షన్ ని సెర్చ్ చేసి “ యాడ్ టూ గూగుల్ బ్రౌజర్ ” ను క్లిక్ చేయగానే ఇన్‌స్టాల్ చెకింగ్ అయిన వెంటనే అప్లికేషన్ మన గూగుల్ బ్రౌజర్‌కి ఐకాన్ లాగా సెట్ అవుతుంది.

7. మరి మనం ఈ ఆప్షన్‌ను ఉపయోగిస్తున్నట్లు ఇతరులకు తెలియకుండా ఉండాలంటే ఏం చేయాలి..? అనే డౌట్ వచ్చిందా..? మీరు కాస్తంత ఫ్రీగా ఉన్నప్పుడు ఈ ఆప్షన్‌ను డిజేబుల్ చేయవచ్చు. డిజేబుల్/ ఎనేబుల్ ఆప్షన్స్ ఉన్నాయి. కాబట్టి... వీటిని తరచుగా మార్చుకొని వాడేసేద్దాం..

8. బ్రౌజర్ ఫార్మేట్ / బ్రౌజర్ ను డిలీట్ చేసి మళ్లీ ఇన్‌స్టాల్ చేసినప్పుడు / పూర్తి సిస్టమ్ ఫార్మేట్ చేసిన సందర్భాల్లో ఈ ఎక్స్‌టెన్షన్ మళ్లీ ఇన్‌స్టాల్ చేసుకోవడం మాత్రం తప్పదు.

## 8. ఫేస్‌బుక్ పోస్ట్‌లను కొందరికే కనిపించే విధంగా పోస్ట్ చేయవచ్చా..?

మిత్రులారా... ఎలా ఉన్నారు..? సరే ఇప్పుడు ఇక ఈ టాపిక్‌ని గురించి మీకు వివరించాలని అనుకుంటున్నాను.

కొన్ని సందర్భాలలో కొన్ని ఫోటోలను , గ్రీటింగ్స్‌ను, ఏదైనా సమాచారాన్ని అందించే పోస్ట్‌ను ఉద్దేశించిన కొద్దిమంది మిత్రులకు మాత్రమే చేరు విధంగా.. కొందరికి మనం ఆ పోస్ట్ చేసినట్లు కూడా తెలయకుండా చేయవచ్చా..? అనే ప్రశ్న చాలా మందిలో ఉంటుంది.

మనం ఏదైనా ఒక పోస్ట్‌ను వ్రాసేటప్పుడు మనకు పోస్ట్ అనే బటన్ సహజంగా కనిపిస్తుంది కదా . ఆ బటన్‌కి ఎడమ పక్కన " పబ్లిక్ " అని కనిపిస్తూ ఉంటుంది. ఈ బటన్‌కు రైట్ కార్నర్‌లో చిన్న ట్రయాంగిల్ కనిపిస్తూ ఉంటుంది. దాని మీద మనం ప్రెస్ చేసినట్లయితే ఆప్షన్స్ కింది విధంగా కనిపిస్తాయి.

1. పబ్లిక్ :

ఈ " పబ్లిక్ మోడ్ " లో మనం పోస్ట్ చేసినట్లయితే ఈ పోస్ట్ మన మిత్రులకే కాదు...ప్రపంచంలో ఎక్కడనుండైనా మన ఫేస్‌బుక్ ఐడీని సెర్చ్ చేయడం ద్వారా మన పోస్ట్ టైం లైన్‌లో కనిపిస్తుంది. సహజంగానే మనం మన పోస్ట్‌లను పబ్లిర్ మోడ్‌లోనే పోస్ట్ చేస్తుంటాము.

2. ఫ్రెండ్స్ :

ఈ " ఫ్రెండ్స్ మోడ్ " లో మనం పోస్ట్ చేసినట్లయితే ఈ పోస్ట్ మన మిత్రులకు మాత్రమే కనిపిస్తుంది. అంటే మన ఫ్రెండ్స్ లిస్ట్‌లో ఉన్న అందరు మిత్రులకు మాత్రమే మన పోస్ట్ కనబడుతుంది. అంటే ఎవరైనా మన పోస్ట్‌ను చదవాలంటే వారు మీకు ముందుగా ఫ్రెండ్‌గా జాయిన్ కావలసిందే తప్ప మన టైం లైన్ వెతికితే ఆ పోస్ట్ కనిపించదు.

3. ఓన్లీ మి :

ఇది కేవలం మనకు మాత్రమే కనిపించే విధంగా పోస్ట్ చేయడానికి ఉపయోగపడేది. మీకు ఇక్కడ ఒక చిన్న రహస్యం చెప్పాలండోయ్... ఏదైనా ఒక మంచి సందర్భాన ఎవరి పోస్ట్‌లోనో మన మనసుకి నచ్చే విధంగా కవితో, కథో, వ్యాసమో, మాంచి గ్రీటింగో.... ఇలా ఎదైనా సరే మీకు తరువాత పనికిరావొచ్చు. తరువాత సందర్భానికి సరిపోవచ్చు అని ఫీలైతే చాలు... దానిని అక్కడ నుండి కాపీ చేసేసి ఓన్లీ మీ మోడ్‌లో పెట్టి పోస్ట్ చేసేస్కోండి.

ఆ తరువాత సందర్భం కుదిరింది...అవతలి వాళ్ళకు పంపించాలని అనుకుంటే.. లేదా పబ్లిక్‌కి మీరు చేసిన పోస్ట్‌లా కనిపించాలంటే ఈ పోస్ట్ సక్కన కనిపించేటుంటి " V " ఆకారంలో ఉన్న బటన్ మీద క్లిక్ చేసి " ఎడిట్ పోస్ట్ " ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకుంటే ఆ రోజు చేయబోయే పోస్ట్ లాగానే కనిపిస్తుంది. దానిని " పబ్లిక్ మోడ్ " కి ఛేంజ్ చేసి పోస్ట్ చేసేస్తే... సూపర్ కదా..ఈ ఐడియా..

3. కష్టమ్ :

ఈ ఆప్షన్ మీద క్లిక్ చేసినప్పుడు మరో రెండు సెక్షన్లు కలిగిన డైలాగ్ బాక్స్ ఓపెన్ అవుతుంది. పోస్ట్ చేర్చ వలసిన వారి పేర్లు మొదటి సెక్షన్‌లో... ఆ పోస్ట్‌ను చేరకూడని వారిని రెండవ సెక్షన్‌లో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Facebooknu+Set+Cheddam**

* * *